# ప్రాంతీయ భేదాలు లేవు.. కొట్లాటలు లేవు..

- పదేండ్ల కాలంగా కలిసిమెలిసి జీవిస్తున్నాం
- ఇక్కడ నివసించే వారంతా కూకట్‌పల్లి బిడ్డలే
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కేపీహెచ్‌బీ కాలనీలో బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 2 : తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ భేదాలు లేవని.. ప్రజల మధ్య కొట్లాటలు లేవని.. ప్రజలందరూ ఒక్కటిగా కలిసిమెలిసి జీవిస్తున్నారని.. హైదరాబద్ నగరంలో ప్రశాంతమైన వాతావరణాన్ని కాపాడుకోవాలంటే మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ, బాలాజీనగర్ డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్ రావు, పగుడాల శిరీషాబాబూరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. బతుకుదెరువు కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో కలిసి మెలిసి జీవిస్తున్నారని గతంలో ఉన్న అపోహలన్నీ తొలగిపోయాయని ప్రజలంతా ఒక్కటేనన్న భావనతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.



సమావేశానికి హాజరైన కార్యకర్తలు

**ప్యారాచూట్ నేతలు వచ్చిపోతారు..**

కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్యారాచూట్ నేతలను రంగంలోకి దింపడం పరిపాటిగా మారిందని.. ఇక్కడ ఎన్నో ఏండ్లుగా ఆయా పార్టీల్లో కష్టపడి పనిచేసిన నాయకులకు గుర్తింపు లేకుండా పోతుందన్నారు. గెలిచినా ఓడినా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించే వారిని గుర్తించాలన్నారు.

**ఆదర్శవంతంగా అభివృద్ధి..**

కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్‌లో వేలాది కోట్లతో ఆదర్శవంతంగా అభివృద్ధి పనులు జరిగాయని.. మోడల్ రైతుబజార్, మోడల్ ఫిష్‌మార్కెట్, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియం, మహిళలకు, చిన్నారులకు ప్రత్యేక పార్కుతో పాటు కాలనీలో 60కి పైగా పార్కులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతల మాయమాటలు నమ్మొద్దని మరోసారి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీని అందించాలని కోరారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ సతీశ్ అరోరా, బీఆర్ఎస్ నేతలు గొట్టిముక్కల వెంగళరావు, ఎం.కృష్ణారెడ్డి, సీహెచ్.ప్రభాకర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలున్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టాలి



కూకట్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

బాలానగర్, నవంబర్ 2: అభివృద్ధికి పట్టం కట్టాలంటే కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపే ధ్యేయంగా గురువారం ఫతేనగర్ డివిజన్లో ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని జింకలవాడ, ప్రభాకర్‌రెడ్డినగర్, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

**కాపు సంఘం నేతల సంఘీబావం..**

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుదే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని బాలానగర్ కాపు సంఘం నేత తోట శివాజి పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తోట శివాజీతో పాటు సంఘం ప్రతినిదులను ఆయన కలిశారు. ఈ దఫా ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని ఆదరించి కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పండాల సతీగౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి నాయకులు అంబటి సునిల్‌కుమార్, శ్రీనివాస్‌రావు, బీవీవీ బాలాజీ, బీంరావు, మురళీ, సురేందర్‌నాయుడు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిపక్షాలను నమ్మితే పదేండ్లు వెనక్కి..**

మూసాపేట, నవంబర్2: కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని మళ్లి ఆశీర్వదించాలని మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అన్నారు. కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం యాదవబస్తీ, జిల్లా బస్తీ, అవంతినగర్‌లలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిల్లా గోపాల్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్, ఐలయ్య యాదవ్, ఇనుగంటి రాజు, రమేశ్‌యాదవ్, వెంకటేశ్, రవిసింగ్, తుకారాం, విష్ణు, రాము, అరుణ్, జైరాజ్ పాల్గొన్నారు.

**కృష్ణారావును ఆదరిస్తే మరింత అభివృద్ధి**

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 2 : బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావును ఆదరించి కారు గుర్తుకు ఓటేస్తే కూకట్‌పల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని గ్రీన్ వోక్, రక్షా సధన్ అపార్టుమెంట్‌లో బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు వాసుదేవరావు, సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు తదితరులున్నారు.



అవంతినగర్‌లో కారు గుర్తుకే ఓటు వేయాలని కోరుతున్న తూము శ్రావణ్‌కుమార్, బీఆర్ఎస్ నేతలు



జింకలవాడలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు అభివాదం చేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్



ఎమ్మెల్యే కృష్ణారావుకు సంఘీబావం ప్రకటించిన కాపు సంఘం నేతలు

# నామినేషన్లకు సర్వం సిద్ధం

- నామినేషన్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు
- రిటర్నింగ్ ఆఫీసర్ టి.శ్యాంప్రకాశ్




కూకట్‌పల్లి అసెంబ్లీ రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 2 : నేటినుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. కూకట్‌పల్లి రిటర్నింగ్ ఆఫీసర్ టి.శ్యాంప్రకాశ్ తెలిపారు. కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ నామినేషన్ కేంద్రంగా మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ కార్యాలయాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. నేటినుంచి ఈనెల 10వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. 13న నామినేషన్ల పరిశీలన, 15 వరకు విత్‌డ్రాకు అవకాశముంటుందన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామని పోటీ చేయాలని ఆసక్తి ఉన్నవారికి నామినేషన్ వేసే ప్రక్రియపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## అమల్లోకి 144 సెక్షన్..

కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నామినేషన్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఈ కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు 5 మందికి మించి గుమికూడి ఉండరాదన్నారు. నామినేషన్ వేయడానికి అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని.. ఇతరులెవరూ కార్యాలయంలోకి రావడానికి అనుమతి లేదన్నారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి వచ్చేవారు సాయంత్రం 3 గంటల తర్వాత రావాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ కేంద్రంలో సీసీ కెమెరా నిఘా ఉంటుందని ప్రతి ఒక్కరూ నియమావళిని పాటించాలని కోరారు. అలాగే ఈ యేడాది ఆన్‌లైన్‌లో కూడా నామినేషన్ వేసే అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఫ్రెషర్స్ డే వేడుకలు..



కూకట్‌పల్లిలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే అండ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సందడిగా సాగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. - కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 2

# నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 2: కొండాపూర్ విద్యుత్ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కేపీహెచ్‌బీ కాలనీ ఏడీఈ ఉదయ్‌కుమార్ తెలిపారు. నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కేపీహెచ్‌బీ కాలనీలోని కొండాపూర్ డీఈ కార్యాలయం ఆవరణలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ గరత్మంతరాజు, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

**బాలానగర్ డివిజన్‌లో..**

బాలానగర్, నవంబర్ 2: విద్యుత్ వినియోగదారుల సమస్యలపై శుక్రవారం సామావేశం నిర్వహించడం జరుగుతుందని బోయిన్‌పల్లి డివిజన్ ఇంజినీర్ భిక్షపతి, బాలానగర్ ఏడీఈ సూర్య ప్రకాశ్, ఆర్ఆర్‌నగర్ ఏడీఈ కేవల్‌కుమార్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి సమస్యలున్నా అధికారుల దృష్టికి తీసుకు వచ్చి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించాలని సూచించారు. విద్యుత్ వినియోగదాలరులకు విద్యుత్ వినియోగంలో ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.

**కొండాపూర్ సబ్ డివిజన్ కార్యాలయంలో**

కొండాపూర్, నవంబర్ 2 : వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కొండాపూర్‌లోని విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కొండాపూర్ ఏడీఈ కమలాకర్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించేందుకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.